# వర్తమాన సీజన్‌లో పాయింట్ అనే మాటను మూడు రూపాలలో స్మృతి లేదా స్వరూపంలోకి తీసుకురావటమే - రక్షణకు సాధనం ... 10-1-94

## మాయ యొక్క ఛాయ నుండి రక్షణగా ఉంచేటందుకు లైట్, మైట్ స్వరూపంలో స్థితులు చేసే సర్వస్నేహి బాప్‌దాదా మాట్లాడుతున్నారు -

విశ్వకళ్యాణకారి బాప్‌దాదా తన యొక్క మాస్టర్ విశ్వకళ్యాణకారి పిల్లలందరినీ చూస్తున్నారు. ప్రతి బిడ్డ యొక్క ఈ బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యం చాలా శ్రేష్టమైనది. ప్రతి ఒక్కరు నెంబర్‌వన్ పురుషార్ధం చేయాలనే లక్ష్యం పెట్టుకుంటూ ముందుకు ఎగురుతూ వెళ్తున్నారు. లక్ష్యం అందరికీ నెంబర్‌వన్‌గా ఉంది కానీ లక్షణాలు నెంబర్‌వారీగా ఉన్నాయి. లక్ష్యం మరియు లక్షణాలు రెండింటిలో తేడా ఎందుకు వస్తుంది? జ్ఞానదాత కూడా ఒకరే, యోగం యొక్క విధి కూడా ఒకటే, దివ్యగుణాలను ధారణ చేసేటందుకు సహజ ప్రత్యక్ష రుజువు అయిన బ్రహ్మాబాబా కూడా ఒక్కరే, సేవాసాధనాలు మరియు సేవా విధిని నేర్పించేవారు కూడా ఒకరే. ముఖ్య విషయం - చదువు మరియు పాలన, రెండింటినీ ఇచ్చేవారు ఒకరే మరియు ఒకే నెంబర్ అయినప్పటికీ ప్రత్యక్షజీవితంలో లక్షణాలు తేడా ఎందుకు వస్తున్నాయి? లక్షణాలు ధారణ చేయటంలో నేను ఏ నెంబర్‌లో ఉన్నాను? అనేది అయితే అందరికీ బాగా తెలుసు. నెంబర్‌వారీ అవ్వడానికి విశేష ఆధారం - పాయింట్ అనే ఒకే మాట. 1. బిందు (పాయింట్) స్వరూపాన్ని అనుభవం చేసుకోవటం 2. ఏ సంకల్పం, మాట లేదా కర్మ అయినా వ్యర్ధం అయితే దానికి బిందువు (పాయింట్) పెట్టడం 3. జ్ఞానం యొక్క, ధారణ యొక్క అనేక పాయింట్స్‌ను మననం చేసి స్వయం పట్ల లేదా సేవ పట్ల కార్యంలో ఉపయోగించటం.

పాయింట్ అనే మాట ఒక్కటే కానీ మూడు రూపాలుగా పాయింట్‌ని సమయానుసారం స్మృతిలోకి, స్వరూపంలోకి తీసుకురావాలి. దీనిలో తేడా వచ్చేస్తుంది. స్మృతి అయితే అందరికీ ఉంటుంది కానీ స్మృతిని స్వరూపంలోకి తీసుకురావటంలో నెంబర్‌వారీ అయిపోతున్నారు. కొన్నిసార్లు బాప్‌దాదా చూస్తుంటే పిల్లలందరు స్మృతిలో చాలా బాగా ఉంటున్నారు. ఇలా అవ్వాలి - అని ఆలోచిస్తూ ఉంటారు కూడా ఇది సత్యం, ఇది అసత్యం అనే జ్ఞానం కూడా ప్రత్యక్షంగా ఉంటుంది. నాలెడ్జ్ ఈజ్ లైట్ (జ్ఞానం అంటే ప్రకాశం), నాలెడ్జ్ ఈజ్ మైట్ (జ్ఞానం అంటే శక్తి) అని అంటారు. ఎక్కడ ప్రకాశం మరియు శక్తి ఉంటాయో అక్కడ ఇలా అవ్వాలి కానీ అవ్వటం లేదు అని అనరు. ఏమి ఆలోచిస్తున్నారంటే - బాప్‌దాదా అయితే ఇలా చెప్తున్నారు, తయారవ్వాలి అనే జ్ఞానం అయితే ఉంది కానీ ఆ సమయంలో నాలో ఏముంది అని కావాలి, కావాలి అనే దానిలోనే ఉండిపోతున్నారు. దీని అర్ధం ఏమిటంటే జ్ఞానాన్ని ప్రకాశం మరియు శక్తి రూపంలో కార్యంలో ఉపయోగించలేకపోతున్నారు. స్మృతి ఉంది కానీ స్వరూపంలో తీసుకువచ్చే శక్తి తక్కువగా ఉంది అని దీనినే అంటారు. ఇది తప్పు-ఇది ఒప్పు, ఇది అంధకారం-ఇది ప్రకాశం, ఇది వ్యర్ధం-ఇది సమర్ధం అనే జ్ఞాన ప్రకాశం ఉన్నప్పుడు, ఇది అంధకారం అని తెలిసి ఉండి కూడా అంధకారంలోనే ఉంటే అటువంటి వారిని జ్ఞాని లేదా తెలివైనవారు అని అంటారా? జ్ఞాని కాదు, మరయితే

Created by Universal Document Converter

ఎవరు? భక్తులా లేక అర్ధ (సగం) జ్ఞానులా? తప్పు అని తెలిసి ఉండి కూడా తప్పు కర్మలకు లేదా సంకల్పాలకు లేదా స్వభావ సంస్కారాలకు వశీభూతం అయిపోతే అటువంటి వారిని ఏమంటారు? వారికి ఏ టైటిల్ ఉండాలి? బాప్‌దాదా సమయం యొక్క వేగాన్ని చూసి పిల్లలందరికీ మాటిమాటికీ ధ్యాస ఇప్పిస్తున్నారు – 'అటెన్షన్' (ధ్యాస) అనే మాటపై డబల్ అండర్‌లైన్ చేయిస్తున్నారు – ప్రకృతి యొక్క తమోగుణిశక్తి మరియు మాయ యొక్క సూక్ష్మ రాయల్ తెలివి యొక్క శక్తి తమ కార్యాన్ని చాలా వేగంగా చేస్తున్నాయి మరియు చేస్తూ ఉంటాయి. ప్రకృతి యొక్క వికారరూపాన్ని తెలుసుకోవటం సహజమే కానీ రకరకాల వికార అలజడులలో అచంచలంగా ఉండటం – దీనిపై చాలా ధ్యాస ఉండాలి. మాయ యొక్క అతిసూక్ష్మ స్వరూపాలను తెలుసుకోవటంలో కూడా మోసపోతారు. మాయ ఎంత సూక్ష్మ రూపాన్ని ధరిస్తుందంటే అసత్యాన్ని సత్యంగా అనుభవం చేయిస్తుంది. అది పూర్తిగా అసత్యం కానీ బుద్ధిని ఎలా మార్చేస్తుందంటే సత్యమైన తెలివిని, అనుభూతి శక్తిని మాయం చేసేస్తుంది. గారడీ మంత్రానికి ఎలా అయితే పరవశం అయిపోతారో అలాగే అనుభూతి శక్తిని మాయం చేసే రాయల్‌మాయ సత్యాన్ని అర్థం చేసుకోనివ్వదు. అవ్వడానికి అది పూర్తిగా అసత్యం కానీ మాయ యొక్క ఛాయకు వశీభూతం అయిపోయిన కారణంగా అసత్యాన్ని సత్యంగా భావిస్తారు మరియు దానిని రుజువు చేయడానికి మాయా సుప్రీంకోర్ట్ యొక్క న్యాయవాదులుగా అయిపోతారు. న్యాయవాదులు ఏమి చేస్తారు? అసత్యాన్ని సత్యంగా రుజువు చేయటంలో తెలివైనవారిగా ఉంటారు. సత్యాన్ని సత్యంగా రుజువు చేయటంలోను ఉంటారు కానీ అసత్యాన్ని సత్యంగా రుజువు చేయటంలో తెలివైనవారిగా ఉంటారు, రెండింటిలో తెలివైనవారిగా ఉంటారు. అందువలన బాప్‌దాదా ' ధ్యాస ' అనేమాటపై అండర్‌లైన్ చేయిస్తున్నారు. అనుభూతి శక్తిని పరివర్తన చేసే సూక్ష్మ రూప మాయా ఛాయ నుండి స్వయం రక్షణగా ఉండండి. ఎందుకంటే మాయ విశేషంగా ఈ స్వరూపంలోనే తన కార్యం చేస్తుంది. అర్థమైందా? ఇప్పుడు ఏమి చేస్తారు? కేర్‌ఫుల్‌గా (జాగ్రత్తగా) ఉండాలి. ఒకవేళ ఎవరైనా విశేషాత్మలు సైగ చేస్తే మాయ యొక్క ఈ ఛాయ నుండి మంచిగా తొలగి బాబా యొక్క ఛత్రఛాయలో స్వయాన్ని మరియు విశేషంగా మనస్సు, బుద్ధిని ఈ ఛత్రఛాయలోకి తీసుకురండి. ఎందుకంటే మనస్సులో అశుభ భావం మరియు భావనను కలిగించే రూపంలో మాయ యొక్క ప్రభావం విశేషంగా నడుస్తుంది, బుద్ధిలో యదార్థ అనుభూతిని సమాప్తి చేసే కార్యం మాయ ద్వారా ఇప్పుడు విశేషంగా జరుగుతుంది. ప్రకృతికి కూడా సీజన్స్ (రుతువులు) ఉంటాయి కదా! ఆయా సీజన్‌ల నుండి రక్షించుకోవడానికి వాటి అనుసారంగా విశేష ధ్యాస పెట్టుకుంటారు. అంటే వర్షాకాలం వస్తే గొడుగు, రెయిన్‌కోట్ మొదలైన వాటి గురించి ధ్యాస పెట్టుకుంటారు, చలికాలం వస్తే వేడినిచ్చే దుస్తుల గురించి ధ్యాస పెట్టుకుంటారు కదా! అదేవిధంగా మనస్సు మరియు బుద్ధిపై కూడా ఈ మాయా ప్రభావం పడకూడదు – దీని కొరకు మొదట రక్షణా సాధనాన్ని పొందండి. ఆ విశేష రక్షణా సాధనం చాలా సహజమైనది, ఇంతకు ముందు కూడా చెప్పాను – 'పాయింట్' అనే ఒకే మాట. సహజమే కదా! పెద్దగా ఏమీ చెప్పలేదు. అంటూంటారు – అవును, నేను ఆత్మను, బిందుస్వరూపాన్ని అని కానీ దానిలో స్థిరం అవ్వటంలేదు. పెట్టాలనుకునేది బిందువు కానీ ప్రశ్నార్థకం లేదా ఆశ్చర్యార్థకం పడిపోతుంది. బిందువు పెట్టడం సహజమా లేదా ఆశ్చర్యార్థకం, ప్రశ్నార్థకం పెట్టడం సహజమా? ఏది సహజం? బిందువు పెట్టటం సహజం కదా! మరలా ప్రశ్నార్థకంలోకి,

Created by Universal Document Converter

ఆశ్చర్యార్ధకంలోకి ఎందుకు వెళ్ళిపోతున్నారు? ఈ విధిని అనుసరించండి. ఇప్పుడు ఇది అసత్యం యొక్క సీజన్, మరియు సత్యం రుజువు రుజువు అయ్యే సీజన్ కానీ అసత్యం అనేది సత్యం కంటే కూడా స్పష్టంగా, ఆకర్షణీయంగా ఉంటుంది. ఈరోజుల్లో ఫ్యాషన్ కదా – అసత్య వస్తువులు ఎంత ఆకర్షణీయంగా ఉంటున్నాయి! వాటి ముందు సత్యమైనవాటి విలువ తగ్గిపోతుంది. స్వచ్ఛమైన వెండి చూడండి మరియు తెల్ల వెండి (వైట్ సిల్వర్) చూడండి, ఏది బావుందనిపిస్తుంది? సత్యమైన వెండి నల్లగా అయిపోతుంది మరియు తెల్ల వెండి సదా మెరుస్తూ ఉంటుంది. అప్పుడు తెల్ల వెండి ఆకర్షిస్తుందా లేదా స్వచ్ఛమైనది ఆకర్షిస్తుందా? కనుక ఈ సీజన్‌ని గ్రహించండి, మాయా స్వరూపాన్ని తెలుసుకోండి, ప్రకృతి యొక్క భిన్న భిన్న తమోగుణి రంగుల్ని తెలుసుకోండి. 1. తెలుసుకోవటం 2. గ్రహించటం. చాలా తెలుసుకుంటున్నారు కానీ గ్రహించడంలో అప్పుడప్పుడు పొరపాటు చేస్తున్నారు, అప్పుడప్పుడు సరిగ్గా చేస్తున్నారు. ఇప్పుడేమి చేస్తారు? రక్షణగా ఉంటారు కదా! మేము అర్ధం చేసుకోలేదు, ఇలా కూడా ఉంటుందా?...అని అనకండి. ఇలా అవునా! ఉంటుందా! ఇవేమీ నడవవు. ఇప్పుడు అయితే బాబా కొద్దికొద్దిగా దయ చూపిస్తున్నారు, అడుగు వేయిస్తున్నారు. కానీ తర్వాత ఏమి జరిగిందంటే, ఎందుకు జరిగిందంటే... ఇలాంటివి ఏమీ వినరు. ఇలా కాదు, అలా... ఇలాంటి వాదనలు వినరు. న్యాయమూర్తి అవ్వండి, మాయ యొక్క న్యాయవాదులుగా అవ్వకండి. వాదించేటప్పుడు చాలా మజా వస్తుంది. అందరూ అనుభవీలే కదా! అనుభవం ఉంటుంది కదా! వినీ వినీ సాక్షి అయ్యి హర్షిస్తూ ఉన్నారు. బాగా అర్ధం అయ్యిందా? పాండవులు, శక్తులు అర్ధమైందా? టీచర్స్, అర్ధమైందా? అందరు అవును, అర్ధమైంది అంటున్నారు, అవును అంటున్నట్లుగా ఫోటో తీస్తున్నారు. మూడవ సీజన్ – విశేషంగా బలహీన స్వభావ, సంస్కారాలు, సంబంధ, సంపర్కాలలోకి రావటం. దీని యొక్క విస్తారం కూడా చాలా పెద్దది. అది ఈరోజు చెప్పను. కొంతమంది పిల్లలు అంటున్నారు – మొదట్లో లేదు, ఇప్పుడు ఏమైందో తెలియటంలేదు అంటున్నారు. ఈ సంస్కారం నాలో ఉండేది కాదు, ఇప్పుడు వచ్చేసింది అని. దీనికి కారణం మరియు విధి యొక్క విస్తారం మరలా ఎప్పుడైనా చెప్తాను. మంచిది.

బాప్‌దాదా యొక్క మహావాక్యాలు వినే మరియు ధారణ చేసే నలువైపుల ఉన్న ఛాత్రకులకు, అన్ని సబ్జక్టులను స్మృతితో పాటు స్వరూపంలోకి తీసుకువచ్చే సమీప ఆత్మలకు, సదా జ్ఞానం యొక్క ప్రతి విషయాన్ని లైట్ మరియు మైట్ స్వరూపంగా కార్యంలో ఉపయోగించే శ్రేష్టాత్మలకు, సదా లక్ష్యం మరియు లక్షణాలను సమానంగా చేసుకునే జ్ఞాని ఆత్మలైన బాబా పిల్లలకు, సదా బాబా యొక్క ఛత్రఛాయలో ఉండేవారికి, మాయ యొక్క ఛాయ నుండి రక్షణగా ఉండేవారికి, తెలుసుకోవటం మరియు గ్రహించడం రెండింటి విశేషతలను జీవితంలోకి తీసుకువచ్చే విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter